ప్రజాశక్తి

గురువారం 6 ఫిబ్రవరి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

అదిగో... అల్లదిగో...!

- డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు
- చేస్తున్న ఉద్యోగాలు వదులుకుని 'శిక్ష'ణకు పరిమితం



ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

డిఎస్‌సి ద్వారా భర్తీ చేసే ఉపాధ్యాయుల పోస్టుల కోసం నిరుద్యోగులు ఏడాదిన్నరగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ జారీ చేయగానే ప్రైవేటు విద్యా సంస్థల్లో చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగాలను వదులుకుని శిక్షణా కేంద్రాలకు పరుగులుపెట్టారు. ఆతరువాత కొద్ది రోజులకు ఈ నోటిఫికేషన్ నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోస్టుల భర్తీ చేస్తామని సిఎం చంద్రబాబుతోపాటు పవన్ కల్యాణ్ తదితరులు హామీలు గుప్పించారు. జూన్ 12న ప్రమాణ స్వీకారం సందర్భంగా సిఎం చంద్రబాబు 16 వేల ఖాళీల భర్తీకి మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తొలి సంతకం చేశారు. ఇప్పటికి దాదాపు 8 నెలలు గడిచింది. ఇంతవరకు నోటిఫికేషన్‌పై స్పష్టత లేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉపాధ్యాయ నిరుద్యోగులు శిక్షణా సంస్థల్లో తమ శిక్షణలను కొనసాగిస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 వేల మంది నిరుద్యోగులు ఉన్నారు. గత జూన్ నాటికి జిల్లాలో 1060 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 1668 పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 2,92,437 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో మొత్తం 12,409 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఏటా దాదాపు వెయ్యి మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేస్తున్నారు. చాలా కాలంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ జరగలేదు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు నాలుగేళ్లపాటు ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ జారీ చేసినా పోస్టుల భర్తీకి నోచుకోలేదు. దీంతో నిరుద్యోగ యువతలో అప్పటి వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు టిడిపి కూటమి నాయకులు మెగా డిఎస్‌సి పల్లవి అందుకున్నారు. ఎన్నికల్లో హామీలు గుప్పించారు. ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత తొలి సంతకం చేసి భర్తీకి వెంటనే నోటిఫికేషన్ ఇస్తామన్నా ఇంత వరకు అతీగతీ లేదని నిరుద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది ఉన్న ప్రైవేటు ఉద్యోగాలు మానుకొని ప్రభుత్వం ఉద్యోగంపై గంపెడాశలు పెట్టుకున్నా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వకపోవడంపై నిరుద్యోగుల్లో అసంతృప్తి ఏర్పడింది. కొంత మంది ప్రైవేటు ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలు వదులుకొన్ని కోచింగ్‌ల కోసం అవనిగడ్డ, వినుకొండ, విజయనగరం వంటి దూర ప్రాంతాలకు కూడా వెళ్లి ఉంటున్నారు. ఆర్థికంగా నష్టపోయారు. కానీ ప్రభుత్వం అదిగో.. ఇదిగో అంటూ 8 నెలలుగా కాలయాపనపై ఉపాధ్యాయ నిరుద్యోగుల్లో అసహనం వ్యక్తం అవుతోంది.

ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రతుల దహనం

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రైతు, కార్మిక నిరసనలు
- పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్



కుంచనపల్లి, నరసరావుపేటలో బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న కార్మిక, కర్షక సంఘాలు



ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్, పల్నాడు జిల్లా

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ అని ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.సూర్యనారాయణ ఆగ్రహం వెలిబుచ్చారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలపడంతోపాటు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణం నెహ్రూ బొమ్మ సెంటర్, ఉండవల్లిలో, తాడేపల్లి మండలం కుంచనపల్లి నటరాజ కళామందిరం వద్ద, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆందోళనలు చేశారు. తాడేపల్లి ప్రాంతాల్లోని నిరసనల్లో పాల్గొన్న హరిబాబు, సూర్యనారాయణ మాట్లాడుతూ కాకులను కొట్టి గద్దలకు వేసేలా బడ్జెట్ ఉందన్నారు. దేశంలో సగభాగం వ్యవసాయం మీద ఆధారపడ్డ కౌలు రైతులను విస్మరించారన్నారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని, పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్. ప్రజల త్యాగాలతో ఏర్పాటైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయొద్దన్నారు. పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులను ఆదుకునే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి సుమారు రూ.3 వేల కోట్లను బడ్జెట్లో తగ్గించడం అన్యాయమన్నారు. విద్యార్థులకు, మహిళలకు, దళితులకు, గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదని, ఉపాధి హామీకి నిధులు తగ్గించారని విమర్శించారు. కార్పొరేట్లను మినహా మిగతా ఏ రంగానికీ ఉపయోపడే బడ్జెట్ ఇది కాదన్నారు. అయినా రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు మోడీ జపం చేస్తున్నారని, ఇది మానుకోవాలని సూచించారు. పోలవరం ముంపు నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా

▶ 2లో

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు : ఎన్నికల అధికారి నాగలక్ష్మి



మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈనెల 3 నుండి 10వ తేదీ వరకూ పని దినాల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ నామినేషన్లను స్వీకరిస్తామని చెప్పారు. 11వ తేదిన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, నామినేషన్ల ఉప సంహరణకు ఫిబ్రవరి 13వ తేదీ సాయంత్రం 3 గంటల వరకూ గడువని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. శాసనమండలి ఎన్నికలు బ్యాలెట్ పేపరుపై, ప్రాధాన్యతా ఓటు విధానంలో జరుగుతుందని, కావున స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటింగ్ విధానంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఆరు జిల్లా పరిధిలో ఉన్న ఈ నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారిగా గుంటూరు కలెక్టర్, ఎఆర్‌ఒలుగా ఆయా జిల్లాల డిఆర్‌ఒలు ఉంటారని, ఏలూరుకు మాత్రం పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎఆర్‌ఒగా వ్యవహరిస్తారని వివరించారు.

జనవరి 30వ తేది నాటికి ఉన్న జాబితా ప్రకారం ఓటర్లు పురుషులు 2,06,176 , మహిళలు 1,40,307 , ట్రాన్స్ జెండర్స్ 46 మంది మొత్తం 3,46,529 మంది ఉన్నారన్నారు. ఆ తర్వాత స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 10వ తేదీ నాటికి తుది

▶ 2లో

ఐవిఆర్ఎస్ కాల్స్ పేరుతో సచివాలయ ఉద్యోగులను కించపరచటం తగదు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేరోజు 95 శాతంపైగా సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నా వారిని ఐవిఆర్ఎస్ కాల్స్ పేరుతో విచారణ చేయటం తగదని ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె.అనురాధ, డాక్టర్ ఎం.గురుస్వామి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ప్రతినెలా పింఛన్లు ఉదయం ఐదు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల్లోగా 95 శాతంపైగా పంపిణీ చేస్తున్నామని, అయినా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా లబ్ధిదారులు ఇచ్చిన స్పందనల పేరుతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టటం ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీయటమేనని అభిప్రాయ పడ్డారు. ఒకవైపు విచారణలో

▶ 2లో

రీసర్వేలో తప్పులు చేస్తే కఠిన చర్యలు

డిప్యూటీ తహశీల్దార్ల రాష్ట్రస్థాయి శిక్షణలో సిసిఎల్ఎ చీఫ్ కమిషనర్ జయలక్ష్మి



శిక్షణలో మాట్లాడుతున్న సిసిఎల్ఎ ఛీఫ్ కమిషనర్ జి.జయలక్ష్మి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

చట్టపరిధికి లోబడి సహజ న్యాయ సూత్రాలను అన్వయిస్తూ రీసర్వేను పూర్తి చేయాలని, గతంలో జరిగిన తప్పిదాలను అధిగమించాలని సిసి ఎల్ఎ చీఫ్ కమిషనర్ జి.జయలక్ష్మి చెప్పారు. రీసర్వే డ్విఉ్యటీ తహశీల్దార్లకు ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి శిక్షణలో ఆమెమాట్లాడుతూ రీసర్వే డిటిలకు విస్తృత అధికారాలు కల్పించామని, వాటిని సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని అన్నారు. కొందరు చేసిన తప్పిదాల వల్ల రెవెన్యూ రికార్డుల్లో లోపాలను అధికమించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్పష్టమైన రికార్డుల రూపకల్పనకు మార్గం సుగమం చేయాలన్నారు. తప్పులు చేసే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల సంచాలకులు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా, రైతుల సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులకు అవకాశం ఉండకూడదన్నారు. రెవిన్యూ సదస్సుల్లో 2.80 లక్షల ఫిర్యాధులు వచ్చాయని, యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసి భవిష్యత్తులో ఈ సమస్యలు ఎదురు కాకుండా చూడాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తేస్తే వాటి పరిష్కారానికి అవసరమైతే చట్ట సవరణలూ చేస్తామని చెప్పారు.

▶ 2లో



దేవాలయ భూములు సాగు చేసే

కౌలు రైతులకు పంటరుణాలివ్వాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

దేవాలయ భూములు కౌలుకు సాగు చేస్తున్న కౌల్దార్లకు పంట రుణాలివ్వాలని కోరుతూ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక బరోడా బ్యాంకు అధికారులకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని మందపాడుకు చెందిన దేవాలయ భూములు 200 ఎకరాలు ఉన్నాయి. వీటిని సాగు చేస్తున్న కౌలు రైతులకు రుణాల మంజూరు చేయాలని కోరారు. బ్యాంక్ మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో అకౌంటెంట్ బాల నాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు. కె.కృష్ణ, ఎ.శ్రీనివాసరావు, బి.చంద్రబాబు, ఎం.సీతారాములు పాల్గొన్నారు.

పద్మశ్రీ షేక్ నాజర్‌కు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దోపిడీ దారుల బారి నుంచి పేదలను కాపాడిన సామాజిక వేత్త బుర్రకథ పితామహుడు పద్మశ్రీ నాజర్ ఆశయాలు గొప్పవని రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అన్నారు. నాజర్ 105 జయంతి సందర్భంగా పాత గుంటూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావుతో పాటు బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్‌సింగ్, రిపబ్లికన్ పార్టీ నాయకులు వి.ముత్తయ్య మాట్లాడుతూ స్వాతంత్రం రాక మునుపే పేదల కష్టాలను, సామాజిక అంతరాలను, పాలేర్ల వెట్టి కష్టాలను బుర్రకథ రూపంలో నాజర్ అద్భుతంగా చెప్పారని కొనియాడారు. పాలేర్లను చైతన్యం చేసి దోపిడీ నుంచి విముక్తి కలిగించారని అన్నారు.



మేయర్ రాజీనామా చేయాలి

ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నగర పాలక సంస్థ కౌన్సిల్‌లో మెజార్టీ కార్పొరేటర్ల మద్దతు కోల్పోయిన మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో కూటమి పార్టీల నాయకులతో బుధవారం సమావేశమైన ఆమె మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ ఫలితాలు చూసి వైసిపికి దిమ్మ తిరిగిందన్నారు. కార్పొరేటర్ల విశ్వాసాన్ని కోల్పోయి మైనార్టీలో పడిన వైసిపి కౌన్సిల్ అధికారికంగా ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు. అభివృద్ధికి మద్దతుగా ఓటు వేసిన వైసిపి కార్పొరేటర్లను బెదిరించే విధంగా వ్యాఖ్యలు చేయటం చేతకాని తనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికీ కొంత మంది వైసిపి వారు వస్తామన్నా తాము జాయిన్ చేసుకోవడం లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గు చేటన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి - తెనాలి

పోలాల్లో పేకాడుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ పరిధిలోని కోపల్లె, గుడివాడ గ్రామ పొలాల్లో పేకాడుతున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ సీహెచ్ ప్రతాప్‌కుమార్, సిబ్బంది బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. నలుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 5200 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రతుల దహనం

(మొదటి పేజీ తరువాయి)

శివశంకరరావు, కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు మాట్లాడుతూ మద్దతు ధరల చట్టం చేస్తామని, రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని మోడీ హామీ ఇవ్వగా బడ్జెట్ మాత్రం వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేలా ఉందని విమర్శించారు. శ్రామిక మహిళ సమన్వయ కమిటీ పల్నాడు జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ కార్మిక వర్గానికి నిధులు కోత విధించారని, అసంఘటిత రంగానికి నిధులే కేటాయించకుండా ఆ రగంలోని కార్మికుల సంక్షేమాన్నే విస్మరించారని అన్నారు. ప్రభుత్వ



తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్‌లో నిరసన



గుండిమెడ బడ్జెట్ పై జరిగిన నిరసన లో మాట్లాడుతున్న జొన్నా శివ శంకరరావు

పరిశ్రమలను, ప్రభుత్వ రంగ సంస్థలను దివాళా తీయించేలా బడ్జెట్ ఉందన్నారు. తాడేపల్లి ప్రాంత నిరసనల్లో వివిధ సంఘాల నాయకులు డి.వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, వి.దుర్గారావు, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కె.బాబురావు, ఎన్.దుర్గారావు, యేసయ్య, వి.శాస్త్రి, టి.నర్సారెడ్డి, ఎం.అమరారెడ్డి, దేవకుమార్, డి.బుల్లి కోటిరెడ్డి, బి.గోపాల్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎం.మహేశ్వరరావు, బాలయ్య, జోసెఫ్, జనార్ధన్, రవి, యోహాను, పి.కృష్ణ, కె.వెంకటేశ్వరరావు, ఎ.రంగారావు, ఎస్.రవికిషోర్, ఎస్.శేషయ్య, సాంబయ్య, శివారెడ్డి, బి.సుబ్బారావు, పిన్నిస్, ఎ.అర్జునరావు పాల్గొన్నారు. నరసరావుపేట నిరసనలో సిలార్ మసూద్, యు.రంగయ్య, వి.వెంకట్, మస్తాన్‌వలి, సుభాష్ చంద్రబోస్, మస్తాన్‌రావు, మోహన్ చంద్ పాల్గొన్నారు.

ఐవిఆర్ఎస్ కాల్స్ పేరుతో సచివాలయ ఉద్యోగులను కించపరచటం తగదు

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారులు ఉద్యోగుల పనితీరును మెచ్చుకుంటున్నారని తెలిపారు. దాదాపు 70 నుండి వంద పింఛన్లు ఒకేరోజు పంపిణీ చేస్తున్నారని, మరోవైపు సర్వేల పేరుతో ఒత్తిడి పెరుగుతోందని ఆవేదని వెలిబుచ్చారు. అయినా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన స్పందనల ఆధారంగా విచారణ చేపట్టడం సచివాలయ ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని, ఈ చర్యను వెంటనే విరమించుకోవాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో రేషనలైజేషన్, ఐవిఆర్ఎస్ కాల్స్ పేరుతో విచారణ ద్వారా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిర్ధిష్టమైన జాబ్‌చార్ట్, ప్రమోషన్ చానల్, గత ప్రభుత్వంలో క్రమబద్ధీకరణ ఆలస్యం ద్వారా జరిగిన తొమ్మిది నెలల అరియర్స్, నోషనల్ ఇంక్రిమెంట్లు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

రీసర్వేలో తప్పులు చేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల అదనపు సంచాలకులు గోవిందరావు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం తరువాత అధునిక పరిజ్ఞానం వినియోగించి చేస్తున్న రీసర్వే విజయవంతం కావాలంటే ప్రతి ఒక్క అధికారి సమస్యలను లోతుగా అవగాహన చేసుకుని పరిష్కారం చూపాలని కోరారు. శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రీసర్వే డిప్యూటీ తాహశీల్దార్‌లు 550 మంది హాజరవగా గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవతేజ, కేంద్ర కార్యాలయం ఉప సంచాలకులు డిఎల్ బిఎల్ కుమార్, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు కెజియా కుమారి, సహాయ సంచాలకులు ఎంవి రంగప్రసాద్, ప్రశాంతి, ఎవిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

జాబితాలో చేరుస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో 416 పోలింగ్ కేంద్రాలున్నాయని, ఓటర్లు ఎక్కువుగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు 67 ఆగ్జలరీ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు ఇచ్చామని, అనుమతులు వస్తే 483 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని తెలిపారు. సాధారణ ఎన్నికల తరహాలోనే ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి (కోడ్) అమలులో ఉంటుందని, పట్టభద్రులను ప్రభావితం చేసే ఎటువంటి కార్యక్రమాలనూ నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పర్యవేక్షణకు మండలానికి ఒకటి, నగరాల్లో జనాభాకు అనుగుణంగా ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లకు నగదు పంపిణీ చేయటం, ప్రలోభాలకు గురిచేయటం, బెదరించటం వంటివి చేస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సాధారణ ఎన్నికల తరహాలోనే ప్రచారానికి సంబంధించి సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. సంబంధిత జిల్లాలలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులే అనుమతులు మంజూరు చేస్తారన్నారు. సింగిల్ విండో ద్వారా ధరఖాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తారన్నారు. టీవీ, రేడియో, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచార కంటెంట్‌కు సంబంధించి ఎంసీఎంసీ కమిటీ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో డిఆర్ఒ ఖాజావలి పాల్గొన్నారు.

జగన్‌వి పగటి కలలు

మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాను మరోసారి సిఎంగా వస్తానని మాజీ ముఖ్యమంత్రి జగన్ పగటి కలలు కంటున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. స్థానిక చుట్టుగుంట వద్ద ఉన్న ఫంక్షన్ హాలులో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలపై కూటమి నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ను మరోసారి నమ్మె స్థితిలో ప్రజలు లేరన్నారు.2019లో ఒక సారి నమ్మి ప్రజలు ఘోరంగా మోసపోయారని తెలిపారు. అందువల్లే గత ఎన్నికల్లో 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పరిమితం చేశారన్నారు. గడిచిన 5 సంవత్సరాల్లో వ్యవస్థలను జగన్ నిర్వీర్యం చేశాడన్నారు. కూటమి చేస్తున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు మరో 20 రోజుల్లో జరుగుతున్నాయని, కూటమి నాయకులు సమన్వయంతో పని చేసి ఆలపాటి రాజాని గెలిపించుకోవాలన్నారు.



ప్రసంగిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

గెలుస్తాం అని మితిమీరిన విశ్వాసం తో కాకుండా ప్రణాళిక బద్ధంగా ఉండాలన్నారు. 7వ తేదీన జరిగే నామినేషన్ లో జనసేన కార్యకర్తలు వీరమహిళలు పాల్గొని మద్దతు తెలపాలన్నారు. మంత్రి నాదేండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఘన విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గల్లా మాధవి, నశీర్ అహ్మద్, పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్‌లేని వాణిజ్య సంస్థల సీజ్ : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో కమర్షియల్ (వాణిజ్య) సంస్థలు, చికెన్ స్టాల్స్ నుండి అనధికార వ్యర్థాల సేకరణ తక్షణం నిలిపివేయాలని, నగర కమిషనర్ పి.శ్రీనివాసులు అన్నారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి కమర్షియల్ సంస్థ డిఅండ్ఒ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్లు, డ్రెయిన్ ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వాణిజ్య సంస్థల నుండి వ్యర్థాల సేకరణకు గతంలో 2 సంస్థలకు కాంట్రాక్ట్ ఇవ్వగా ఆయా సంస్థల కాంట్రాక్ట్ గడువు ముగిసిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున కోడ్ అనంతరం నూతన టెండర్ పిలుస్తామని తెలిపారు. కానీ కొంత మంది జిఎంసి నుండి అనుమతులు లేకుండా అనధికారికంగా ఆయా సంస్థల నుండి వ్యర్థాలు సేకరణ చేసి, అధిక మొత్తంలో నగదు వసూళ్ళు చేస్తున్నారని ఫిర్యాదులు అందాయన్నారు. వారు వసూళ్ళు నిలిపేయకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చికెన్ స్టాల్స్ నుండి వ్యర్థాల సేకరణను టెండర్ ద్వారా కాంట్రాక్టర్‌కి కేటాయించామని, క్షేత్ర స్థాయిలో ఆయా స్టాల్స్ నిర్వాహకులు సదరు కాంట్రాక్టర్‌కు వ్యర్థాలను ఇవ్వకుండా అనధికారిక వ్యక్తులకు ఇస్తున్నారన్నారు. ఆ విధంగా సేకరించిన వ్యర్థాలను చేపల చెరువులకు తరలిస్తునారని, వారిపై స్వచ్ఛ సర్వేక్షణ్, ప్రజారోగ్య రక్షణ రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్‌లు ఉండాల్సిన సంఖ్య కంటే తక్కువగా ఉన్నాయని గుర్తించామని, వచ్చే శనివారం నాటికి నూరు శాతం ట్రేడ్ లైసెన్స్‌లు విధించడం, పాత వాటిని రెన్యువల్, ఫీజుల వసూళ్లు చేయాలని ప్రజారోగ్య విభాగ అధికారులను, కార్యదర్శులను ఆదేశించామన్నారు. శనివారం తర్వాత ట్రేడ్ లైసెన్స్ లేని కమర్షియల్ సంస్థలను సీజ్ చేస్తామన్నారు. శంకర్ విలాస్, ఇన్నర్ రింగ్ రోడ్ గడ్డిపాడు రైల్వేగేటు వద్ద ఆర్ఒబిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, సంజీవయ్య నగర్, శ్యామలా నగర్ దగ్గర కూడా ఆర్ఒబి మంజూరయ్యే అవకాశం ఉన్నందున నగరంలో ప్రజల రాకపోకలకు వీలుగా రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు అత్యావశ్యకమన్నారు. డ్రెయిన్లు, రోడ్లు ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి సిబ్బందే తొలగిస్తారని స్పష్టం చేశారు. నగర ప్రజల సౌకర్యార్థం, మౌలిక వసతుల కల్పనకు కోసం జిఎంసి చేపట్టే చర్యలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివద్ధి పనులకు టెండర్ ద్వారా వర్క్ ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్లు పనులను వేగంగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం కాంట్రాక్టర్లు క్షేత్ర స్థాయిలో తమ సమస్యలపై కమిషనర్‌ను చాంబర్‌లో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల వారీగా టెండర్ పొందిన పనులు, పెండింగ్ పనులను కాంట్రాక్టర్లు వెంటనే చేపట్టాలన్నారు. అభివద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రతి పని నేరుగా తనిఖీ చేసిన అనంతరమే బిల్లుల చెల్లింపు చేస్తామన్నారు. కొందరు కాంట్రాక్టర్లు తమ చేయగలిగిన స్థాయికి మించి కాంట్రాక్ట్‌లు పొంది, పనులను అసంపూర్తిగా చేస్తున్నారని, అటువంటి వారు తొలుత పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే అనేక పనులను నేరుగా తనిఖీ చేయగా నాణ్యతా లోపాలను గుర్తించామన్నారు. అభివద్ధి పనులను నగరంలో అన్ని ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి సరఫరా, వీధి దీపాలు, ప్యాచ్ వర్క్‌లను వేగవంతం చేయాలన్నారు. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ బిగ్ కెపాసిటిని జిఎంసి అభివృద్ధి పనుల కాంట్రాక్ట్‌లు పొందేందుకు అమలు చేయాలని కోరారు.

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్న కమిషనర్

రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలి

నగరంలో పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి, పన్నుల వసూళ్ళలో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులు, ఆర్.ఐలపై చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో రెవిన్యూ విభాగం అధికారులతో ఆస్తి పన్ను వసూళ్ళపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే జిఎంసి రెవెన్యూ వసూళ్లలో వెనుకబడి ఉందని, తదుపరి సమావేశం బుధవారం నాటికి బకాయిలలో 50 శాతం వసూళ్లు చేయకపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటా మన్నారు. విఎల్‌టి, వాటర్ చార్జెస్ వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. వాటర్ చార్జెస్ చెల్లించని వారికి కనెక్షన్లను కట్ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. లీజులు పూర్తైన వాటికి నిబంధనల ప్రకారం లీజులను పునరుద్దరించాలని, 25సంవత్సరాలు పైబడిన వాటికి టెండర్ నిర్వహించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాసరావు, సెక్రటరీ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తండ్రిని చంపిన కేసులో కొడుకు అరెస్ట్

ప్రజాశక్తి-ఈపూరు

నూజెండ్ల మండలం నూజెండ్ల గ్రామానికి చెందిన తండ్రి గంగినేని కొండయ్య(85) ను చంపిన కేసులో కొడుకు గంగినేని వెంకటేశ్వర్లును నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు దర్యాప్తు అధికారి వినుకొండ రూరల్ సీఐ కె ప్రభాకర్ తెలిపారు. నిందితుడిని బుధవారం వినుకొండ కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. జనవరి 30వ తేదీన తండ్రి గంగినేని కొండయ్యను కొడుకు గంగినేని వెంకటేశ్వర్లు నూజెండ్ల గ్రామం నుండి కారులో తీసుకొచ్చి ఈపూరు మండలంలోని భద్రుపాలెం గ్రామ సమీపంలోని నాగార్జునసాగర్ ప్రధాన కుడి కాలువ లో తోసేసి చంపిన సంగతి పాఠకులకు విదితమే.

బాలికను వేధించిన వ్యక్తికి 14రోజుల రిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలోని పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలికను వెంబడించి అసభ్యకరంగా ప్రవర్తించిన ఎర్రబాలెంకు చెందిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు బుధవారం రూరల్ ఎస్ఐ వెంకట్ తెలిపారు. బాలిక ఈనెల 1వ తేదీన సాయంత్రం స్కూలు అనంతరం తన చెల్లితో కలిసి ఇంటికి వెళుతుండగా ఓ వ్యక్తి వెంబడించి అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక తల్లిదండ్రు లకు తెలిపింది. ఈ మేరకు తల్లిదండ్రులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా, స్థానికులు ఇచ్చిన సమాచారం నేపథ్యంలో కేసు నమోదు చేసి సదరు వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వెంకట్ తెలిపారు. న్యాయస్థానం ముందు నిందితుడిని హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారని పేర్కొన్నారు. సదరు వ్యక్తి ఎయిమ్స్ వైద్యశాల ఆపరేషన్ థియేటర్‌లో అవుట్సోర్సింగ్ ఉద్యోగి అని తమ విచారణలో తేలినట్లు చెప్పారు.

హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి తెనాలి

మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వని కారణంగా ఓ వ్యక్తిపై హత్యాయత్నం చేసిన నిందితుడిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక నాజరుపేటకు చెందిన గొంది బసవయ్య అద్దెకు ఆటోలను తిప్పుతుంటాడు. ఇతని వద్ద అంగలకుదురుకు చెందిన అనిల్ ఆటోలు అద్దెకు తీసుకుంటుంటాడు. అనిల్‌తో పాటు ఇస్లాంపేటకు చెందిన జూపల్లి వేణు, అతని స్నేహితుడు రాము గత నెల 31వ తేదీ రాత్రి మద్యం తాగడానికి బసవయ్యను డబ్బులు అడిగారు. అందుకు అతను నిరాకరించడంతో బసవయ్య గొంతుపై వేణు కత్తితో పొడిచాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పట్టణ వన్ టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులపై చర్యలు తీసుకోవాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISKAHAPATNAM
I A 212/2022 O.S.176/2022

Between
Sri Gopisetti Srinu
...Petitioner/Plaintiff
And:
Sri Allam Srinivas Rao
and others
...Respondents/Defendants

NOTICE

To
2.Simhadri Vijaya Durga
W/o Venkata Satynarayana
residing at Dr No. 4-139
Tirumala Nagar NTC Back
Side Mangalagiri Guntur Dist.

Whereas the Petitioner/ plaintiff instituted the above suit against all you and the same is stand posted to **10-02-2025** for your appearance and on that day **at 10-30 am** you should appear before the aforesaid Honourable court either in person of through an Advocate without fail, else the matter will be determined in your absence.

BY COURT ORDER
P SREENIVAS, Advocate
B-6, Pavan Enclave,
Dabagardens,Visakhapatnam
Cell 9849400096

ఎమ్మెల్సీ ఎన్నికలకు మూడు నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బుధవారం మూడు నామినేష్లు దాఖలయ్యాయి. గుంటూరు కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందచేశారు. విజయవాడ రూరల్ గొల్లపూడికి చెందిన ఇండిపెండెంట్ పప్పూరి వెంకటఅశోక్, రేపూడికి చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థి ఎంర్రెడ్డి శివారెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా, కంచికచర్లకు చెందిన ఇండిపెండెంట్ గుడిస రాంబాబు నామినేషన్లు వేశారు.

అవగాహనతోనే క్యాన్సర్ నివారణ

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

చిన్నవయసు నుంచే తగిన అవగాహనతో జీవన శైలిని ఏర్పరచుకుంటే కాన్సర్ వ్యాధిని నివారించుకోవచ్చునని విజిఐఎస్ అధ్యక్షురాలు డాక్టర్ వెల్లంకి శ్రీదేవి అన్నారు. ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహనా సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గర్భాశయ క్యాన్సర్, రొమ్ము కాన్సర్‌పైన అవగాహనా కల్పించారు. యుక్త వయసు నుంచే బాలికలు, మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే కాన్సర్‌ను దూరంగా ఉంచవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వర్శిటీ ప్రో వైస్ ఛాన్సలర్లు, కఎల్ మహిళా డెవలెప్ మెంట్ కన్వీనర్ పాల్గొన్నారు.

సుజుకి యాక్సెస్ 125 సిసి స్కూటర్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు



స్కూటర్‌ను విడుదల చేస్తున్న అతిథులు

సుజుకీ యాక్సెస్ 125 సిసి స్కూటర్‌ను బుధవారం ఆటోనగర్‌లోని బ్రాంచ్‌లో విడుదల చేశారు. ఈ స్కూటర్ ప్రారంభోత్సవానికి సరిపూడి సుజుకి సంస్థ అధినేత సరిపూడి అనిల్‌కుమార్, ఎస్ఎం ఐపిఎల్ ఆర్ఎం శివరామకృష్ణ, ఏఆర్ఎం బాలకృష్ణ, సిఇఒ శ్రీనివారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూవీలర్ విక్రయంలో ఎంతో ఖ్యాతి గడించిన సరిపూడి సుజుకి సంస్థ జపాన్‌కు చెందిన సుజుకి 125 సిసి స్కూటర్‌ను విడుదల చేయటం అభినందనీయం అన్నారు. ఇది అన్ని వర్గాల వారికి ముఖ్యంగా యువతకు ఎంతో క్రేజ్‌ను కలిగిస్తుందన్నారు. సరిపూడి అనిల్ కుమార్ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగి, డ్రైవింగ్‌కు ఎంతో సులువైందని, నాణ్యతలో సాటిలేని స్కూటర్‌ను పది సంవత్సరాల వారంటీతో కష్టమర్లకు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుర ప్రము ఖులు, కష్టమర్లు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజ శ్రీ నరసరావుపేట ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో..
E.P 13/2024 IN OS 333/2019

గొంటు వెంకటరెడ్డి .... డిక్రీ హోల్డరు/వాది

మరియు

1) వాసవి ఫర్టిలైజర్స్ నరసరావుపేట, రి॥ బై, ఇట్స్ ప్రోప్రయిటర్ : కనమర్లపూడి చంద్రశేఖర్,
2) కనమర్లపూడి చంద్రశేఖర్ S/o కృష్ణమూర్తి, హిందువు, వయసు 50 ఏళ్ళు, వ్యాపారం, R/D No: 193, వీధి నెం. 340, భరంపేట, నరసరావుపేట పోస్ట్, మండలం, పల్నాడు జిల్లా.

..... జడ్జిమెంట్ డెటార్స్/ప్రతివాదులు

పైన తెలిపిన అమలు పిటిషను లో ఇందలి డిక్రీ హోల్డర్, ఇందలి జడ్జిమెంట్ డెటార్సుకు ఎన్ని పర్యాయములు వేలము నోటీసులు పంపియున్నను తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. వాయిదా ది.17-02-2025 న అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా కానీ లేక మీ న్యాయవాది ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా ది.17-02-2025

ఇట్లు.
ముత్తవరపు శ్రీనివాసరావు,
అడ్వకేట్, నరసరావుపేట- 522601
సెల్ నెం.9603037801

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) MANGALAGIRI
I.A. NO. 133/2024 IN H.M.O.P. NO. 151/2022

BETWEEN:
MARELLAANUSHA
...Petitioner/ Respondent
AND
MARELLA SIVA SANKAR
..... Respondent/Petitioner

To
Marella Siva Sankara Rao
S/o Nageswara Rao R/o D.No.5-423,
Near Govt. Hospital, Kothapalem Road,
Nuthakki Village, Mangalagiri Mandal
Guntur Dist. A.P.

పై నెంబరు గల పిటీషన్లో పిటీషనరును హెచ్.యం.ఓ.పి.లో రెస్పాండెంట్ను అయివున్నాను. పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన మీరు మారేళ్ళ అనూషపై డైవర్స్ పిటీషన్ వేసి డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీని రద్దుపర్చమని మారేళ్ళ అనూష పైకోర్టు నందు ఆర్డర్ -9 రూల్ -13 సి.పి.సి. పిటీషన్ను దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఈ పిటీషన్లో రెస్పాండెంట్ అయిన మారేళ్ళ శివ శంకరరావు గారికి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందువలన శ్రీ కోర్టు వారు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా సదరు నోటీసు విషయము తెలియజేయమని ది.13-02-2025వ తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥ లకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

KOKA VENKATA PRASAD
Advocate for Petitioner/ Respondent
Mangalagiri.
Cell: 9848295585

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
O.S.75/2023

Between:
1 Vemula Parvathi
2. Vemula Saroja,
3. Vemula Naga Srikanth ..... Plaintiffs
And
1. Kunkalaguntla Vijaya
W/o. Satyanarayana,
2. Kunkalaguntla Srinivas,
S/o. Satyanarayana,
3. Kunkalagunta Venkata Ramana
S/o. Satyanarayana
All are R/o. 11-823/A, 6th lane,
Pattabhi Seetharamaiah Nagar, Nagaralu,
Amarvathi Road, Guntur, Guntur Dist.
.... Defendants

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది. 21-2-2025 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 21- 2. 2025

జె.శివగణేష్
వాది తరపు అడ్వకేట్, తెనాలి.
సెల్ నెం. 7893096457

నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయం, వడ్లమూడి

ఇందుమూలముగా వడ్లమూడి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగాది:26.02.2025 న వడ్లమూడి క్వారీ వద్ద ఉన్న బాలకోటేశ్వర స్వామి దేవస్థానం వద్ద జరుగు క్వారీ తిరునాళ్ళు సందర్భంగా వడ్లమూడి గ్రామ పంచాయతీ వారు చేపట్టవలసిన ఈ క్రింది పనులకు లోకల్ కొటేషన్స్ కోరబడుచున్నవి. సదరు ఈ క్రింది పనులు చేపట్టి పూర్తి చేయుటకు ఆసక్తి కలవారు ఈ క్రింది సంతకం దారుని వద్దగాని వారి అనుమతి పొందిన వారి వద్ద గాని తమ కొటేషన్స్ ది:08.02.2025 తేది లోపల దాఖలు చేయవలసిందిగా కోరబడుచున్నవి. సదరు దాఖలు చేసిన కొటేషన్స్ లో నుండి తక్కువ కొటేషన్ దారుని కొటేషన్ తదుపరి గ్రామపంచాయతీ సాధారణ సమావేశమునందు చర్చించి ఆమోదించబడును. ఆమోదించబడిన కొటేషన్ దారుడు తనకు కేటాయించబడిన పనులను నిర్ణీత సమయము లోపల పూర్తి చేయవలెను. సదరుపనులకు సంబంధించిన బిల్లులు ఈ గ్రామ పంచాయతీ సాధారణ నిధుల లభ్యతను బట్టి చెల్లింపబడును.

చేయవలసిన పనులు

నెం.	పని వివరము	పూర్తి చేయవలసిన కాల వ్యవధి
1	పంచాయితీక్యాంపుఆఫీసు కు తాటి ఆకు పందిళ్ళు పూర్తి చేయుట	ది: 17.02.2025 నుండి ది: 19.02.2025
2	సిబ్బందికి ఉదయము టిఫిన్ మద్యాహ్నం భోజనం రాత్రికి భోజనం మనిషి 1 కి చొప్పున	ది:24.02.2025 నుండి ది:27.02.2025 రోజుకి 100 మందికి
3.	తాత్కాలిక మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయుటకు గాను షామియానా వేయించుట మరియు మంచినీటి రమ్ములు ఏర్పాటు చేయుట	ది: 24.02.2025 నుండి ది: 26.02.2025 వరకు
4	క్యాంపు ఆఫీసు కు లైటింగ్ ఏర్పాటు చేయుట	ది:17.02.2025 నుండి ది:27.02.2025 వరకు
5	జనరేటర్ ఏర్పాటు చేయుట	ది:17.02.2025 నుండి ది: 27.02.2025వరకు
6	వేజండ్ల అడ్డరోడ్డు నుండి విజ్ఞాన్ కాలేజీ వరకు రెండు వైపులా లైటింగ్ ఏర్పాటు చేయుట	ది: 24.02.2025 నుండి ది:26.02.2025 వరకు
7.	వేజండ్ల అడ్డరోడ్డు నుండి విజ్ఞాన్ కాలేజీ వరకు రెండు వైపులా కలర్ లైటింగ్ ఏర్పాటు చేయుట	ది: 24.02.2025 నుండి ది: 26.02.2025 వరకు
8	షాపులకు లైటింగ్ ఏర్పాటు చేయుట	ది:24.02.2025 నుండి ది: 26.02.2025 వరకు
9	వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచీ నీటి సరఫరా	ది:24.02.2025 నుండి ది:27.02.2025 వరకు
10	వాటర్ ట్యాంకర్ల ద్వారా గ్రౌండ్ లెవలింగ్ చేయుటకు నీరు సరఫరా చేయుట	ది:17.02.2025 నుండి ది: 27.02.2025 వరకు
11	గ్రౌండ్ లెవలింగ్ చేయుటకు రోటా వీటర్ వేయుట	ది: 17.02.2025 నుండి ది:27.02.2025 వరకు

గద్దె సుభాష్ చంద్రబోస్, పంచాయతీ కార్యదర్శి ,
వడ్లమూడి గ్రామపంచాయతీ, చేబ్రోలు మండలం.

ఆదాయం పెంచకపోగా సబ్సిడీల కోత

వ్యవసాయాన్ని దెబ్బతీస్తూ, ఉపాధి హామీని నీరుగారుస్తూ కేంద్ర బడ్జెట్ - కార్మిక హక్కులను కాలరాసేలా లేబర్ కోడ్‌లు

రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు - కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా బుధవారం నిరసనలు చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఇందులో భాగంగా పిడుగురాళ్లలోని బ్యాంక్ సెంటర్‌లో రైతుసంఘం, సిఐటియు ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేయగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కేంద్రబడ్జెట్ రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల చట్టం చేస్తానని హామీ ఇచ్చిన మోడీ ఇప్పటికీ వాటిని నెరవేర్చలేదన్నారు. పైగా తాజా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఇస్తున్న సబ్సిడీలకు కోత విధించారని, ఇది ఆహార భద్రతకు ప్రమాదమని చెప్పారు. రైతులను రుణం విముక్తులను చేసేందుకు రుణ విమోచన చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీను మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను లేబర్ కోడ్‌ల ద్వారా హరిస్తున్నారని, బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. రైతుకూలీ సంఘం నాయకులు రాంబాబు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడి మోడీ ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలన్నారు. నిరసనలో డి.భూలక్ష్మి, ఎస్.వెంకటకృష్ణ, ఎం.సైదులు, జి.నాగేశ్వరరావు, సుజాత, దేవి, అన్నపూర్ణ, రామయ్య, ఎం.శ్రీను, వెంకటస్వామి పాల్గొన్నారు.




క్రోసూరులో

ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడారు. దేశ జనాభాలో 70-80 శాతంగా ఉన్నటువంటి రైతులు, వ్యవసాయ కార్మికులకు నిరుద్యోగులకు బడ్జెట్ నిరాశను మిగిల్చిందన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస పని భద్రత కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తూ ఏటికేడు నిధులు కోత విధిస్తున్నారన్నారు. ఏడాదికి 200 పనిదినాలు కల్పించడంలోపాటు పట్టణాలకూ దీన్ని విస్తరించాలని కోరారు. లేకుంటే సరైన ఉపాధి దొరక్క గ్రామీణ, పట్టణ ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోతుందని చెప్పారు. ఈ ఏడాది జనవరి 26 నాటికి 17654 కంపెనీలు మూతపడ్డాయని రాజ్యసభలో కేంద్ర ప్రకటించారంటే ఉపాధి ఏ స్థాయిలో దెబ్బతింటుందో అర్థం చేసుకోవాలన్నారు. శతకోటీశ్వర్లపై సంపద పన్ను పెంచాలని, ఉపాధి హామీ చట్టానికి 50 శాతం నిధులు అదనంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు టి.హనుమంతరావు, ఆర్.వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు, సిహెచ్.యేసయ్య, జి.మహేష్, కె.గోపీకృష్ణారెడ్డి, డి.ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని రెంటపాళ్లలో బడ్జెట్ ప్రతులను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. కౌలురైతు సంఘం సత్తెనపల్లి మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ పేదలకు, రైతులకు, అసంఘటితరంగ కార్మికులకు, విద్యా, వైద్య రంగాలకు తీవ్రమైన నష్టం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి ఎం.నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జె.భగత్, మహిళా సంఘం నాయకులు డి.మేరమ్మ, కెవిపిఎస్ నాయకులు బి.రామారావు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అమూల్య, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు డి.నాగేశ్వరరావు, అనూష, మల్లీశ్వరి, అనిల్, రవి, పెద్దబ్బాయి పాల్గొన్నారు.



రెంటపాళ్లలో



దాచేపల్లిలో

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక నారాయణపురంలో సిపిఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఎఐటియుసి జిల్లా ఆధ్యక్షులు కె.వెంకటరావు మాట్లాడారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమణరెడ్డి, ఎడ్ల భాస్కరరావు, పి.వెంకట నాగరాజు, జి.వలి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ముప్పాళ్లలో

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని నార్నెపాడు, మాదలలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. రైతుసంఘం అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడారు. కె.ప్రభాకర్, డి.అప్పారావు, ఎం.నాగేశ్వరరావు, టి.మస్తాన్‌రావు, పెద్దిరెడ్డి, పి.ఇస్రాయెలు, పి.ప్రకాశరావు, ఎం.వెంకటరెడ్డి, పి.సైదాఖాన్, జి.జాలయ్య, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



లింగంగుంట్లలో రీ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

గ్రామాల్లో పల్నాడు కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-చిలకలూరిపేట : మండలంలోని పలు గ్రామాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యాలయాలను తనిఖీ చేశారు. కావూరులో వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించి ఎరువుల తయారీ, రాబడి వివరాలడిగారు. సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద పంట కాల్వ పూడిక తీత పనులను పరిశీలించి పని దినాలు, వేతనాలపై వివరాలడిగారు. లింగంగుంట్ల వద్ద భూముల రీసర్వేను పరిశీలించిన కలెక్టర్.. అవకతవకలకు వీల్లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ మాధవిలత ఉన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్, చిరు వ్యాపారులు

ప్రత్యామ్నాయం కోసం చిరు వ్యాపారుల వినతి

ప్రజాశక్తి - రాజుపాలెం : కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో షాపులు కోల్పోతున్న తమకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించాలని రాజుపాలేనికి చెందిన చిరు వ్యాపారులు కోరారు. ఈ మేరకు సర్పంచ్ పి.అశోక్ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎన్.దుర్గేశ్వరరావుకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ రహదారి వెంట 30 ఏళ్లుగా దుకాణాలతో ఉపాధి పొందుతున్నారని, విస్తరణ నేపథ్యంలో వీరంతా ఉపాధి కోల్పోతారని చెప్పారు. ప్రత్యా మ్నాయంగా మండల పరిషత్ స్థలంలో దుకాణాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు ఎల్.వీరయ్య, సిహెచ్.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -రెంటచింతల : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ సహాయ సంచాలకులు జగదీశ్వర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. క్వింటాళ్ రూ.7,550 మద్దతు ధరకు పంటను కొంటారని, తేమశాతం 12 కంటే తక్కువగా ఉండేలా రైతులు చూసుకోవాలని అన్నారు. పంటను అమ్మాలనుకంటే రైతుసేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో బి.బ్రహ్మారెడ్డి, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

అమలవ్వని ఎన్నికల కోడ్!

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇచ్చిన ఆదేశాలు కొన్నిచోట్ల ఇంకా అమలు కావడం లేదు. రాజకీయ నాయకుల ఫొటోలు, బ్యానర్లు తీయించాలని జిల్లా స్థాయి అధికారులూ ఐదురోజుల కిందటే ఆదేశాలు జారి చేసినా క్షేత్రస్థాయిలో అవి ఆచరణలోకి రాలేదు. మండల పరిధిలోని జానపాడులో బుధవారం సాయంత్రం కూడా స్థానిక ఎమ్మెల్యే, ఇతర నాయకులతో పెద్ద కటౌట్‌ను అంతే ఉంచారు.



అటవి, రెవెన్యూ భూముల హద్దులు ఖరారు

పట్టాలు పొందిన రైతులకు పొజిషన్ చూపాలి

రైతులు, సంఘాలు

ప్రజాశక్తి - అచ్చంపేట

తాళ్లచెరువు రెవెన్యూ పరిధిలోగల సర్వే నంబర్ 320 నుండి 337 వరకు పేదలకు డికే పట్టాలిచ్చిన భూముల పోరాటం కొలిక్కొచ్చింది. అటవి, రెవెన్యూ శాఖాధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆ భూములను బుధవారం మళ్లీ పరిశీలించి అటవి, రెవెన్యూ శాఖల భూమలకు హద్దులు నిర్ణయించింది. డికె పట్టాలు పొందిన రైతులను భూముల్లోకి అటవీ శాఖాధికారులు అనుమతించని నేపథ్యంలో మూణ్ణెల్లకుపైగా రైతులు ఆందోళన బాటపట్టారు. రైతుసంఘం ఆధ్వర్యంలో అధికారులకు విన్నవించడం, రెవెన్యూ సదస్సుల్లో సమస్యలను వివరించడం వంటివి చేశారు. ఈ నేపథ్యంలో డిఆర్వో కుసుమకుమారి, ఎఫ్‌బిఒ యేసురత్నం, డిప్యూటీ తహశీల్దార్ జానీబాష, సర్వేయర్ యు.ఏడుకొండలు, వీఆర్వో శేషయ్య జాయింట్ యాక్షన్ కమిటీగా హద్దులు నిర్ణయించారు. 1993 ఎఫ్ఎంబి చిత్రాల ప్రకారం డీకే పట్టా పొందిన రైతులకు కొలతలు వేసి పొజిషన్ చూపించాల్సి ఉంది. ఈ ప్రక్రియనూ త్వరగా పూర్తి చేయాలని రైతుసంఘం నాయకులు రావెల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కెకె రెడ్డి కోరారు. కార్యక్రమంలో రైతులు సుంకర ఆదినారాయణ, వి.వెంకటేశ్వర్లు, దిబ్బయ్య, ఎస్.భానురావు, ఎస్.శేషమ్మ, కె.పద్మ, కె.నాగసంధ్య పాల్గొన్నారు.



హద్దులు నిర్ణయిస్తున్న అటవి, రెవెన్యూ శాఖాధికార్లు



కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం ప్రచారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు కోరారు. ఈ మేరకు సిఐటియు నాయకులు టి.శ్రీనివాసరావుతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రజా సంఘాల కార్యకర్తలు బుధవారం ప్రచారం చేశారు. నిరంతరం ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగుల పోరాటాల్లో పాల్గొంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసే లక్ష్మణరావుకు మెదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.


తెనాలిలో


దుగ్గిరాలలో


పెదనందిపాడులో


ఫిరంగిపురంలో


తాడికొండలో


మేడికొండూరు

కేంద్ర బడ్జెట్లో వ్యవసాయం ఏది?

రైతు, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దేశంలో ప్రజలు నూటికి 70 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం 2.5 శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ రైతులు స్థానిక ఐతానగర్‌లో బడ్జెట్ ప్రతులను తగులబెట్టారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 8 ఏళ్ళలో 1.474 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నా బడ్జెట్ లో దాని ఊసే లేకపోవడం దుర్మార్గమన్నారు. ఎరువుల సబ్సిడీలో రూ 3412 కోట్లు కోత విధించటం కారణంగా వాటి ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, రైతు, కౌలు రైతులకు, రుణమాఫీ చేయాలన్నారు. అనంతరం రూరల్ మండలం గుడివాడ చర్చి సెంటర్‌లో బడ్జెట్ కాపీలు దహనం చేశారు. కార్యక్రమంలో పాలరైతుల సంఘం జిల్లా నాయకులు వేజెండ్ల తబిత, అత్తోట సరోజిని, తెనాలి మరియమ్మ, కూచిపూడి శకుంతల, జ్యోతుల కోటేశ్వరరావు, బండి సుధాకర్, తెనాలి ఝాన్సీ, లంకా రత్నం, మేకల మరియదాసు, వేజెండ్ల నాగేశ్వరరావు, తెనాలి శాంత కుమారి, కొలకలూరి జార్జి, ప్రవీణ్, బండికళ్ల సమాధానరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దుగ్గిరాల పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కూడా ఆంధ్రాకి మొండిచేయి దక్కిందని అన్నారు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించిన బడ్జెట్ ఊసే లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44లేబర్ కోడ్‌లను నాలుగు కోడ్‌లుగా చేశారని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టిబాలరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగమల్లేశ్వరరావు రైతు సంఘం మండల అధ్యక్షులు ఎన్ యోగేశ్వరరావు సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీనివాసరావు సిహెచ్ పోతురాజు నాగయ్య రమాదేవి అద్దంకి పాములు ఏసు పాదం పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పెదనందిపాడు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై నిరసనగా బుధవారం పెదనందిపాడు లోని పాత బస్టాండ్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకట శివరావు, సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ బడ్జెట్లో 2.5 శాతం నిధులు మాత్రమే వ్యవసాయ రంగానికి కేటాయించారని, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఊసే లేదని, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు చేయలేదని తెలిపారు. అదేవిధంగా కార్మిక హక్కులను కాలరాసే విధంగా 44 చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లను తీసుకు వచ్చారని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివద్ధికి బడ్జెట్లో కేటాయింపులు లేకపోవడం దారుణం అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పోపూరి సుధీర్, నాయకులు కన్నెగంటి చంద్రరావు, పి సలీం, గద్దె మల్లేశ్వరరావు, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి, తమలపాకుల గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ మేడికొండూరు సచివాలయం వద్ద, పేరేచర్లలో రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నిరసనలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బొట్ల రామకృష్ణ మండల సిఐటియు అధ్యక్షుడు ఎస్ఎం బాష,నాగేశ్వరరావు, అంకమ్మరావు,దావీదు,ఏసోబు,బెన్ని,మంగమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి, ఉపాధి హామీకి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని రైతు సంఘం మండల కార్యదర్శి చింతల భాస్కర్ రావు అన్నారు. బుధవారం తాడికొండ బస్టాండ్ వద్ద ఈ మేరకు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో బాణావతి భద్రయ్య శ్రీనివాసరావు మహేష్ జోజి సుభాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025 - 26 బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని , వ్యవసాయం, విద్యకు వైద్యానికి కూడా నిధులు తక్కువ కేటాయించారని సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌వలి విమర్శించారు. ఫిరంగిపురంలో సిపిఎం, రైతు సంఘాలు సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మార్పులు రంగ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్ లా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ విమర్శించారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ కోడలి వద్ద బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగేశ్వరావు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివ రావు, గండికోట దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు కె.బి ప్రసాద్

నల్లచట్టాలకు వ్యతిరేకంగా తెనాలిలో నిరసన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దని, రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. బుధవారం మున్సిపల్ మార్కెట్ ఎదురుగా అన్నాబత్తుని పుర వేదిక వద్ద నిర్వహించిన ధర్నాలో బాబు ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్రం ఏర్పడ్డాక కార్మికుల కోసం పార్లమెంట్ 44 చట్టాలను చేసిందని తెలిపారు. 2020, 21, 22 సంవత్సరాల్లో మొత్తం 29 నల్ల చట్టాలను ఏకపక్షంగా రద్దు చేసిందని తెలియజేశారు. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని కానీ అవి కార్మికులకు ఉరితాళ్లే అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల్లో వచ్చిన నిరసనలకు తలొగ్గి వాటి అమలును నిలిపివేశారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల జరిగిన తర్వాత తిరిగి అధికారం చేజిక్కించుకొని వాటిని అమలు చేయటానికి పూనుకున్నారని చెప్పారు. వచ్చే ఏప్రిల్ లో నల్ల చట్టాలు అమలకు ఆదేశాలు జారీ చేశారని, అవి అమలైతే ఎనిమిది గంటల పనిదినాలు కాస్త 12 గంటలు లేక అంతకన్నా ఎక్కువ గంటలు పని చేయాల్సి వస్తుందని అన్నారు. తద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రత సన్నగిల్లుతుందని స్పష్టం చేశారు.లేబర్ కోడ్ రద్దయ్యేవరకు కార్మికులంతా ఏకమై పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి యు సుధాకర్, ఎం పద్మ, వెలుగు లక్ష్మీనారాయణ, మంద్రు మరియమ్మ, కంచర్ల సుశీల, పి జయలక్ష్మి, సుభద్ర, వై అంజి, టి గోపి, జి వెంకటసుబ్బయ్య, సిహెచ్ శేషగిరిరావు, వెంకటేశ్వర రావు, కె శ్రీనివాసరావు, పి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రజాసంఘాల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

కృష్ణా, గుంటూరు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు రావును గెలిపించాలని కోరుతూ బుధవారం తాడేపల్లి బోస్ బొమ్మ సెంటర్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో ప్రజాసంఘాల నాయకులు విస్తృతంగా పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. పట్టభద్రుల ఓటర్ల నుండి సానుకూల స్పందన వ్యక్తం అయింది. ఈ కార్యక్రమంలో బూరుగ వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, గాదె సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, శౌరీభర్తులోం, కట్ట మేరీ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు దోచిపెట్టే బడ్జెట్

గుంటూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు మరింత దోచిపెట్టే విధంగా ఉందని కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకష్ణమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, ఎఐఎఫ్‌టియు (న్యూ) జిల్లా కార్యదర్శి కూరపాటి కోటయ్య, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్మిక హక్కులు కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ కాకుండా పరిరక్షించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థల్లో ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానం రద్దుచేసి, శాశ్వత ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని, సంవత్సరంలో 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని, వారికి కనీస వేతనం రూ.600లు చెల్లించాలని తదితర డిమాండ్లతో నిరసనలు చేపట్టామన్నారు. కేంద్రప్రభుత్వ మొండి వైఖరి విడనాడే వరకూ కార్మికులు ఉధృత పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అరుణ్ కుమార్, హనుమంతరావు, సిఐటియు నాయకులు బి.ముత్యాలరావు శ్రీనివాసరావు, మస్తాన్ వలి, సలీం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఐఎఫ్‌టియు నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.


నిరసనలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

కేన్సర్‌పై సెయింట్ ఆన్స్‌లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స మహిళా కళాశాలలో బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఎకో క్లబ్, ఎన్‌ఎస్‌ఎస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నాగిశెట్టి. ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రస్తుత రోజుల్లో వ్యాప్తి చెందుతున్న సర్వైకల్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన కల్పించారు. వివిధ రకాల కేన్సర్‌లకు తగిన పరిష్కారాలను వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్‌రోజ్, ఎకోక్లబ్, ఎన్‌ఎస్‌ఎస్ కన్వీనర్లు, ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, కె.విద్యాధరి, ఐ.ఆదిలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై చలపతి కాలేజీలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో పోటీ పరీక్షలపై ఈఈఈ విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సేస్ అకాడమీ డైరెక్టర్ బి.రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న మహారత్న, నవరత్న, మినరత్న, యుపిఎస్‌ఇ, ఎస్‌ఎస్‌ఈ, గేట్ పరీక్షల ద్వారా ఉద్యోగాలు ఎలా సాధించాలనే విషయంపై అవగాహన కల్పించారు. కెరీర్ గైడెన్స్‌పై, ఆ ఉద్యోగాలలో పరీక్ష విధానం, టిప్స్ గురించి, మంచి మార్కులు ఎలా సాధించాలనే అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బి.రామారావు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్‌రావు, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ నరేంద్రకుమార్, అకడమిక్ డీన్ జె.లక్ష్మీనారాయణ పాల్గొని సత్కరించారు.



రామారావును సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

అసలు కంటే కొసరే ఎక్కువ

- వినియోగ ఛార్జీల కంటే సర్దుబాటు బాదుడే ఎక్కువ
- విద్యుత్ బిల్లులు చూసి హడలెత్తుతున్న ప్రజలు

ప్రజాశక్తి - మాచర్ల

అధిక మొత్తంలో వస్తున్న విద్యుత్ బిల్లులతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. అసలు కంటే కొసరే ఎక్కువ అన్నట్లు వాడకం ఛార్జీల కంటే వడ్డింపులే అధికంగా ఉండటంతో విద్యుత్ వినియోగదారులు లబోదిబోమంటున్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు అధికంగా వసూలు చేస్తున్నారని నాడు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరూరా తిరిగి బాదుడే బాదుడు అంటు ప్రజా ఆందోళన చేపట్టి అధికారంలోకి వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో పరోక్ష ఛార్జీల పేరిట వసూలు చేసిన ఛార్జీలను ఎప్పుడు తగ్గిస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇంకా కనికరించలేదనే విషయం ప్రస్తుత విద్యుత్ బిల్లులను చూస్తే అర్థం అవుతుంది. ఎనర్జీ ఛార్జీలకంటే 7 రకాల (పరోక్ష ఛార్జీలు) వడ్డింపులే ఎక్కువగా ఉన్నాయి. ఓ విద్యుత్ బిల్లును పరిశీలన చేయగా ఆసక్తికరమైన అంశాలు వెలుగుచూశాయి. చెల్లించవలసిన బిల్లు మొత్తం రూ.739 ఉండగా వాడకం యూనిట్ ఛార్జీలు రూ349.50గా ఉంది. ఎనర్జీ ఛార్జీలకు తోడుగా విద్యుత్ సంస్థ వసూలు చేసే 7 రకాలు వడ్డింపులు రూ.389.20గా ఉంది. దీంతో విద్యుత్ బిల్లులు నేరుగా పెంచ కుండా పరోక్ష ఛార్జీల పేరిట వసూలు చేసే మొత్తం అధికంగా ఉన్నాయని వినియోగ దారులు వాపోతున్నారు. ఇక వాటి వివరాలు పరిశీలిద్దాం. ఎనర్జీ ఛార్జీలు(వాడకం యూనిట్స్) 110 యూనిట్స్‌కు గాను రూ 349.50కి తోడు 1) ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.20లు, 2) కస్టమర్ ఛార్జీలు రూ.45లు, 3) విద్యుత్ సుంకం రూ.6.60లు, 4) ట్రూఅప్ ఛార్జీలు (31/36) రూ.59.35లు, 5) ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు (05/22) రూ.122.65లు, 6) ఎఫ్‌పిపిసిఎఛార్జీలు (04/23) రూ. 83.60లు, 7)ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు (12/24) రూ.48లు, వెరసి రూ. 389.20లుగా ఉంది. రూపాయికి దగ్గరగా సవరణ చేసేందుకు మరో రూ.0.30 పైసలు వడ్డించారు. కూటమి ప్రజా ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను, పరోక్ష ఛార్జీలను సమీక్షించి తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వినియోగదారులు అంటున్నారు.



ఇటీవల ఓ వినియోగదారునికి వచ్చిన కరెంటు బిల్లు


మ్యాప్‌ను పరిశీలిస్తున్న జెసి సూరజ్ ధనుంజయ్ గనోరే

అమరావతి, క్రోసూరు మండలాల్లో జెసి పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అమరావతి మండలం లింగాపురం గ్రామంలో, క్రోసూరు మండలం నిర్మాణంలో ఉన్న పంపు హౌస్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆకస్మిక తనిఖీ చేశారు. పల్నాడు జిల్లాలో ఈ రెండు మండలాల గుండా వెళ్లే గోదావరి నీళ్ల పెన్నానదికి మధ్యలో ఉన్న అమరావతి, క్రోసూరు మండలాల మధ్య వెళ్లనున్న దృష్ట్యా, ఆ పనిని మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఇంజనీర్లతో సత్తెనపల్లి ఆర్డీవో రమణకాంత్ రెడ్డి, అమరావతి తహశీల్దార్, క్రోసూరు తహశీల్దార్, జల వనరుల శాఖ అధికారులు, సర్వేయర్లు, వీఆర్వోలు సేకరించాల్సిన భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ ఇరిగేషన్, ఇంజనీర్లు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

500 సీసీ కెమెరాలు ఏర్పాటు : ఎస్ఐ

ప్రజాశక్తి-దాచేపల్లి

మండలంలోని అన్ని గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించేందుకు ఎస్‌పి కె. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 500 సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ పాపారావు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వరస దొంగతనాల నేపథ్యంలో సీసీ కెమెరాలను చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మాట్లాడుతున్న సర్పంచి అశోక్

వర్మీకంపోస్టు తయారీపై అవగాహన

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

తడి చెత్త పొడి చెత్త వేరు చేయటం వర్మీ కంపోస్ట్ తయారీ విధానంపై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. బుధవారం సత్తెనపల్లి మండలం నందిగామ ఐటిసి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ శిక్షణ కేంద్రంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు.పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి. ఎంవి భాస్కర్ రెడ్డి మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ మోహనరావు యుపిఆర్‌డి శ్రీనివాసరెడ్డి ఐటిసి రిసోర్స్ పర్సన్ చంబేటి బొల్లయ్య పంచాయతీ కార్య దర్శులు కుంభ వెంకటేశ్వర్లు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.


పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, యుటిఎఫ్ నాయకులు

పాకెట్ బుక్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ

ప్రజాశక్తి -దాచేపల్లి

దాచేపల్లి యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పాకెట్‌బుక్‌ను బుధవారం ఆవిష్కరించారు. నూతనంగా మండల విద్యా అధికారి-1గా బాధ్యతలు స్వీకరించిన బి.మల్లికార్జునశర్మను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఎంఈఓ చేతుల మీదుగా యుటిఎఫ్ ప్యాకెట్‌బుక్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి మండల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ డ్యూటీ, ఈఎల్ఎస్, ఎస్ఎస్‌సి సప్లిమెంటరీ ఎగ్జామ్స్ డ్యూటీకి సంబంధించిన పెండింగ్ సప్లిమెంటరీ బిల్స్‌ను సకాలంలో పూర్తి చేయాలని ఎంఈఓను కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు, మండల శాఖ నాయకులు దాసరి కొండలు, ఎస్‌కె మస్తాన్ వలి, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

మట్టపల్లికి ఘన నివాళి

ప్రజాశక్తి -రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో స్వాతంత్ర సమర యోధుడు పల్నాటి గాంధీగా పేరుగాంచిన నాళం మట్టపల్లి 64వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మట్టపల్లి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా రూపొందించాలని ఎల్ఐసి డివో భిక్షాలు నాయక్ కోరారు. స్వాతంత్ర సమయోధులు కాలంలో అజ్ఞాతంలో ఉన్న సమరయోధులకి అన్న పానీయాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆరుగురు విద్యార్థులకు 4 వేల రూపాయల నగదును అందజేశారు టెన్త్ చదివే 28 మంది విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు జామెంట్రీ బాక్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త నాళం నరసింహారావు ప్రిన్సిపల్ మోహన్, గొంటు ఆదిరెడ్డి నాళం పెదబాబు మట్టపల్లి పాల్గొన్నారు.


మట్టపల్లికి నివాళి అర్పిస్తున్న ఎల్ఐసి డిఒలు

నడికుడి రైల్వే జంక్షన్‌లో లిఫ్ట్ ఏర్పాటు

ప్రజాశక్తి-దాచేపల్లి

నడికుడి రైల్వే జంక్షన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు లిఫ్టులను ఏర్పాటు చేసినట్లు బుధవారం రైల్వే అధికారులు తెలిపారు.ఇటీవల రైల్వే జంక్షన్ అభివృద్ధి పనులకు రైల్వేశాఖ నిధులు కేటాయించిందన్నారు. వీటిలో భాగంగానే ప్లాట్‌ఫాం మారేందుకు వృద్ధులు, వికలాంగులు, మహిళలు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు రెండు వైపుల రెండులిఫ్ట్ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - రాజుపాలెం

పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఈనెల 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించే లక్షడప్పులు, వేలగొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు వాసా వెంకటరామయ్య పిలునిచ్చారు. మాదిగల బారి సంకతిక ప్రదర్శనలో మండలంలోని మాదిగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వాసామని, వాసారాయన్న, లంకపున్నయ్య పాల్గొన్నారు.

పంటపొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు


శనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు


ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని జొన్నగడ్డ, పెద్దరెడ్డిపాలెంగ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పర్యటించి రైతులు సాగు చేస్తున్న శనగ, దాళ్వా వరి, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఎఫ్.టి.సి డి.డి.ఏ ఎం.శివకుమారి, ఏడిఏ పి.మస్తానమ్మ రైతులకు సూచించారు. పంటలకు తెగుళ్ళ సోకకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రైతు తక్కువ పెట్టు బడితో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. పంట మార్పిడి, అధిక ఉత్పత్తి వంగడాల సాగుతో లాభాలను ఆర్జించవచ్చన్నారు. ప్రస్తుతం వరి పంటలో జింకు లోపం గమనించి నివారణకు చిలామిన్ జింక్‌ను పంటపై పిచికారీ చేసుకోవాలని, మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణతో పాటు సాగులో అనుసరించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను సూచించారు. నత్రజని ఎరువులను తగు మోతాదులో మాత్రమే వాడాలని శనగ పంటను పరిశీలించి సమగ్ర యాజమాన్య చర్యలను వివరించారు. తప్పని సరిగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. పిఎం కిసాన్ లబ్ది పొందు రైతులందరూ ఫామ్ రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు ఎన్‌పిఎస్ఎస్ యాప్ ద్వారా సూచనలు సలహాలు తెలుసుకోవచ్చన్నారు. రైతులు ఈ యాప్ వలన తమ పొలాలలోని చీడపీడలను, తెగుళ్లను గుర్తించి తగు చర్యలను తీసుకునేందుకు ఈ యాప్ సహా యపడుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసును విచారించిన గురజాల డిఎస్పి

ప్రజాశక్తి -రెంటచింతల

మండలంలోని తుమ్మురకోట గ్రామాన్ని గురజాల డిఎస్పి బి ఎల్ ఎన్ జగదీష్ బుధవారం సందర్శించారు గత సంవత్సరం ఫిబ్రవరి 28న కర్ర ముఖాయిలను కులం పేరుతో దూషించారని ఫిర్యాదుపై సాక్షులను విచారించే నిమిత్తం వచ్చారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా సత్రశాలల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు ఆయన వెంట ఎస్సై సిహెచ్ నాగార్జున ఎండోమెంట్ ఈవో రామిరెడ్డి ఉన్నారు.


భూమిని రీసర్వే చేస్తున్న తహశీల్దార్ అర్జున్‌నాయక్

తప్పులు లేని రికార్డుల కోసమే రీ సర్వే

ప్రజాశక్తి- రెంటచింతల

తప్పులు లేని రికార్డులు వివాదాలు లేని గ్రామాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తహశీల్దార్ అర్జున్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మల్లవరం గ్రామంలో నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నంబరు 32/3 లో3.93 ఎకరాల భూమిని రీసర్వే చేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో జి.రామిరెడ్డి వీఆర్వోపాపారావు పాల్గొన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధించుకోవచ్చు

ఎపిఎన్‌జీవో క్యాలెండర్ ఆవిష్కరణలో షేక్ ఖాసీం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ :

ఉద్యోగులు ఐక్యంగా ఉంటేనే న్యాయపరంగా రావాల్సిన హక్కులను సాధించుకోవచ్చునని ఎపిఎన్జీవో మాచర్ల తాలూకా యూనిట్ అధ్యక్షులు షేక్ ఖాసీం అన్నారు. బుధవారం ఎపిఎన్జీవో నూతన సంవత్సర క్యాలెండర్లను మాచర్ల రూరల్ పోలీసుస్టేషన్‌లో సిఐ షేక్ అఫీజ్ బాషా ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ నాయకులు ప్రతి ప్రభుత్వ కార్యాలయంకు వెళ్లి క్యాలెండర్లను అందించారు. ఈ సందర్భంగా షేక్ ఖాసీం మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యత గురించి ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్జీవోస్ మాచర్ల యూనిట్ కార్యదర్శి టి. నాగేశ్వరరావు, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండరును ఆవిష్కరిస్తున్న సిఐ షేక్ అఫీజ్‌బాషా

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - రాజుపాలెం

తనేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు తెలకుట్ల రాజేశ్వరి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి సత్యనారాయణ తెలిపారు. సమావేశానికి జెడిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు,కో- ఆప్షన్ సభ్యులు ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని తెలిపారు.

మలేషియా ఎగ్జిబిషన్‌కు జాన్‌రత్నబాబు చిత్రాలు ఎంపిక

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు బి.జాన్ రత్న బాబుకు ప్రతిష్టాత్మక అవకాశం లభించింది. ఆయన గీసిన చిత్రం బెస్ట్ ఆఫ్ రిస్ట్స్ మలేషియా, ఇంటర్నేషనల్ మాస్టర్ అఫ్ ఆర్ట్ గ్యాలరీ ఇమేజ్ చిత్రాలలో ప్రదర్శితం కానున్నాయి. ఈ మేరకు ఆ సంస్థ ప్రసిడెంట్ ఘఫార్ బహరి సందేశం, ప్రశంసాపత్రం పంపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంపికయిన 50 పెయింటింగ్‌లను జూన్‌లో మలేషియా లోని పుత్ర జయ పట్టణంలో ప్రదర్శన చేయనున్నారు. జాన్ రత్న బాబు గత సంవత్సరం నవంబర్ లో యూకే లోని ప్రతిష్టాత్మక సారాస్ ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్ ఎంపవర్మెంట్ కలెక్టివ్ పేరుతో ఆర్ట్ ఎగ్జిబిషన్ లో పెయింటింగ్ ప్రదర్శన చేసి క్లాసికల్ క్యూబ్యిజం తనదైన సరికొత్త చిత్రాలతో అంతర్జాతీయ స్థాయి ప్రశంసను పొందారు. ఆ ఎగ్జిబిషన్



జాన్‌రత్నబాబును అభినందిస్తున్న పలువురు

కు 10 దేశాల నుంచి 12 మంది ఆర్టిస్టులలో ఇద్దరు భారతీయులు ఉండటం అందులో జాన్ రత్న బాబు ఒకరు. భారతదేశం నుంచి ఇద్దరిని ఎంపిక చేయగా వారిలో జాన్ రత్న బాబు ఉన్నారు. ఏపీ లోని వైజాగ్ లో జరిగిన జి20 సదస్సుకు జాన్ రత్న బాబు ఆధ్వర్యంలో గీసిన చిత్రాలు ప్రత్యేక ప్రశంసలను పొందాయి. ఆయనకు ఇది 5వ అంతర్జాతీయ ప్రదర్శన. ఇప్పటి వరకు 150 అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత రోకాక్ యూనివర్సిటీ కోలబ్రేషన్ డ్యూట్స్చె అకాడమి జర్మనీ నుండి క్రియేటివిటీ సర్టిఫికెట్ పొందడం విశేషం. ఈ గౌరవం 2022లో ఇండియాలో పొందింది జాన్ రత్నబాబు మాత్రమే కావడం గమనార్హం. ఈ సందర్భంగా విసి ఆచార్య కె. గంగాధరరావు, రెక్టర్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, రాష్ట్ర సజనాత్మక సాంస్కతిక శాఖ చైర్పర్సన్ తేజస్విని, దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు, డిగ్రీ పరీక్షలకు ఆర్డినేటర్ ఆచార్య ఎన్ వి కష్ణారావు, ఫైన్ ఆర్ట్స్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి దేవకాంత్ సి ఎస్ ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం వి రమణ, వై. రాధాకష్ణ జాన్ రత్న బాబును అభినందించారు.



పెసర పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

పెసర పంటలో బూడిద తెగులు నివారణకు సూచనలు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో బుధ వారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు హాజరై రైతులతో కలిసి పెసర పంటలో బూడిద తెగులు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. మినుము,పెసర పంటలలో తెల్ల దోమ నివారణకు ఏ మందులు వాడాలి సస్యరక్షణ చర్యలు ఎలా తీసుకోవాలనేది రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి.సంధ్యారాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్వి శివాజీ, ఎస్ వి శివరావు, వి ఏ ఏ లు హేమంత్, త్రివేణి, అఖిల రైతులు పాల్గొన్నారు.

పరిశోధనా సంస్థతో వివిఐటి అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - పెదకాకాని

జాతీయ సాంకేతిక అధ్యాపకుల శిక్షణ, పరిశోధన సంస్థ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై) వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య అధ్యాపకులు, విద్యార్థులలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, సాంకేతిక విద్యా, పరిశోధనా, నైపుణ్యాభివృద్ధిపై దృష్టిసారించేలా అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఎన్.ఐ.టి.టి.టి.అర్ చెన్నై నందు ఆ సంస్థ డైరెక్టర్ డా॥ ఉషానటేషన్, వివిఐటి డైరెక్టర్ డా॥రావెల నవీన్ మధ్య ఈ ఒప్పంద మార్పిడి జరిగిందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఉమ్మడి పరిశోధనా ప్రాజెక్టులు, సాంకేతిక విద్యా నాణ్యత పెంపు, ఫ్యాకల్టీ ఎక్సెంజ్ వంటి అంశాలలో సహకారం అందుతుందని వివరించారు. పాఠ్యాంశఅభివృద్ధి, ప్రశ్నపత్రం సెట్టింగ్, నిరంతర మూల్యాంకన పద్దతులు, విద్యాఆడిట్, అక్రిడిటేషన్ రంగాలలో శిక్షణ



ఒప్పంద మార్పిడి చేసుకుంటున్న ఉషానటేషన్, రావెల నవీన్

ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రెండు సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా ఉన్న సాంకేతిక అధ్యాపకులకు అభివద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలపై శిక్షణ, వర్క్షాప్, సెమినార్, సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు విద్యార్థులను సన్నద్ధం చేయడం, పరిశ్రమల సమస్యలకు సమర్ధవంతమైన పరిష్కారాలను సూచించడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

64 రోజుకు చేరిన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలు

ప్రజాశ క్తి-తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 64 రోజుకు చేరుకున్నాయి. దీక్ష లో బి నవనీతం, వి.రిబ్కా, కాశమ్మ, ఎస్ ధనమ్మ, సారమ్మ కూర్చున్నారు. దీక్షలనుసిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు పోరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టులు ఇచ్చిన తీర్పులను ప్రభుత్వం అమలు జరిపి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతంలో పర్యటించి తమ ప్రభుత్వం అధికారంలో కొస్తే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం ఆశీర్వాదం, యెహోషువ, వై సులోమన్, ఎం గురవయ్య, ఎస్.కె ఆరిఫ్, వై సుబ్బారావు, కెఅగ్గయ్య, ఎన్ సుబ్బారావు, ఆర్ ఇస్రాయిల్, బి అంకయ్య, ఎం శివకుమారి, వై రమాదేవి, టి దుర్గా భవాని, ఈ సారమ్మ, డి రమణ, బి సామ్రాజ్యం పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్య (ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్) వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం నందివెలుగు అంగన్వాడి కేంద్రంలో మూడేళ్ళలోపు చిన్నారుల తల్లులతో సమావేశాన్ని నిర్వహించారు. చిన్నారులు ఎదుగుదల పర్యవేక్షణ ప్రాముఖ్యతలను నందివెలుగు సెక్టార్ సూపర్వైజర్ యామిని తెలియ జేశారు. గ్రోత్ మానిటరింగ్ ద్వారా ప్రతినెలా క్రమం తప్పకుండా చిన్నారుల ఎత్తు, బరువు కొలిచి వారి శారీరక వృద్ధిని సాధారణ ప్రమాణాలతో పోల్చి గ్రోత్ చాట్‌లో గుర్తించడం, దీని ద్వారా పిల్లలకు సంబంధించిన పోషకాహార లోపాలతో పాటు అసాధారణ ఎదుగుదలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టవచ్చు న్నారు. దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య పిల్లల సమగ్ర అభివృద్ధి



చిన్నారుల తల్లులతో మాట్లాడుతున్న సూపర్వైజర్ యామిని

సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులను ఆకర్షించేవిధంగా రకరకాల బొమ్మలతో అంగన్వాడీ కేంద్రాన్ని తీర్చిదిద్దారు. కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్తలు కె జ్యోతి, ఎ మణి, పి శిరోమణి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గున్నారు.

జైళ్ళలో కుల వివక్ష దారుణం : కేసన శంకరరావు

ప్రజాశక్తి మంగళగిరి

దేశంలోని అనేక జైళ్ళలో అనేక దశాబ్దాలుగా కారాగార నిబంధనలకు కళంకం తెచ్చేలా, కుల ఆధారిత నియమ-నిబంధనలు అమలుపరుస్తూ, కుల వివక్ష కొనసాగించడం దారుణం, రాజ్యాంగ విరుద్ధమంటూ, ఇటీవల సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడంపై ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బుధవారం ఒక ప్రక టనలో హర్షం వ్యక్తం చేశారు. ఊడవడం, కడగడం వంటి శుభ్రం చేసే పనుల్లో నిమ్న కులాల ఖైదీలను, వంట, తోట పనుల్లో అగ్రకుల ఖైదీలను కేటాయించడం, గదుల కేటా యింపులో ఖైదీల మధ్య కుల వివక్ష చూపడం అన్యాయమని తెలిపారు. జైలు మాన్యువల్సును సమూలంగా మార్చాల్సి ఉందని అత్యున్నత న్యాయస్థానం ఇప్పటికైనా తెల్పడం సంతోషదాయక మన్నారు. దిగువ కులాల వారిపై 'అరే, ఒరేయ్' పదజాలం ఉపయోగించడం అగ్రవర్ణ ఖైదీల విషయంలో మర్యాద పూర్వక సంభాషించడం వంటి వివక్షతలకు వ్యతిరేకంగా, జైలు మాన్యువల్స్‌ను విలువలు-ప్రమాణాలతో రూపొందించాలన్నారు. సామాన్యంగా జైళ్ళలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారే 90 శాతానికి పైగా ఉంటారన్నారు. సుప్రీంకోర్టు సూచించిన మేరకు 2016లో ప్రవేశపెట్టిన తాజా మోడల్ ప్రిజన్ మాన్యువల్, 2023 నుంచి అమలు చేస్తున్న మోడల్ ప్రిజన్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్ లలో మార్పులు చేసేలా, కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనాలని వారు కోరారు.



అవగాహన కల్పిస్తున్న హెల్త్ కౌన్సెలర్

విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై కౌన్సెలింగ్

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి కేకే మున్సిపల్ హై స్కూల్‌లో విద్యార్థులకు బుధవారం గుంటూరు డిస్ట్రిక్ట్ కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పోలు రవికుమార్ మానసిక ఆరోగ్యం కెరియర్ గైడెన్స్‌పై కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రవర్తన భావోద్వేగం విద్యా పరమైన సవాళ్లను గుర్తించి పరిష్కరిస్తామని అన్నారు. పాంశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కే దర్యావళి మాట్లాడుతూ మానసిక స్థితిగతులను పరిష్కరించడం కోసం కౌన్సిలర్లను నియమించటం పిల్లల జీవితాల్లో మార్పులు కచ్చితంగా వసాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆట వస్తువులను అందజేస్తున్న కోదండ రామయ్య

పాఠశాలకు ఆట వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని కేకే మున్సిపల్ హై స్కూల్ లో బుధవారం కమర్షియల్ టాక్స్ రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్. ఆకురాతి కోదండరామయ్య అనేక రకాల ఆట వస్తువులను బహూకరించారు. క్యారం బోర్డు, టెన్నికాయిట్, చెస్ బోర్డులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ దర్యావలి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఉపయోగపడే ఆట వస్తువులను అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజుబుల్ పోలీసులతో నేరాలు అదుపులోకి : అడిషనల్ ఎస్పి

ప్రజాశక్తి-తాడేపల్లి

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు తాడేపల్లి ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. విజుబుల్ పోలీసింగ్ వలన ప్రజలకు వారి పరిధిలో జరిగే అసాంఘీక కార్యక్రమాలు నివారించేందుకు దోహదం చేస్తుందని అడిషనల్ ఎస్పీ రవికుమార్ అన్నారు.నేరాల నివారణతో పాటు స్థానికంగా ఉండే నేరస్తుల సమాచారంతో వారి కదలికలపై నిఘా ఉంటుందని అన్నారు. డ్రగ్స్, బహిరంగ మద్యపానం, దొంగతనాలు వంటి వాటిని నివారణ చేయటంలో ఈ విజుబుల్ పోలీసు ఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సతీష్‌కుమార్

ఇంటర్ పరీక్షలకు 48 కేంద్రాలు ఏర్పాటు

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో జిల్లాలో మార్చి ఒకటి నుండి 20వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు 48 కేంద్రాలు ఏర్పాటు చేశామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు వెల్లడించారు. బుధవారం బుధవారం జిల్లా కేంద్రం నరస రావుపేట కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. 17, 905 మంది మొదటి ఏడాది విద్యార్థులు, 14,529 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు కలిపి మొత్తం 32,434 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారన్నారు. వీరితో పాటూ మరో 2117 మంది విద్యార్థులు మార్చి 03 నుంచి 15 వరకూ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారన్నారు. 9 కేంద్రాల్లో ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక హెల్త్ అసిస్టెంట్‌ను అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఏ పరీక్షా కేంద్రానికి అయినా చేరుకునే విధంగా కీలక ప్రాంతాల్లో మెడికల్ వ్యాన్లను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవిని ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నిర్వహించాలని ఆర్టీసీ ప్రతినిధులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మురళి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి నీలావతి దేవి, జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్. చంద్రకళ, డీఎంహెచ్‌ఓ రవి, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్

80 ఈవెంట్లలో పాల్గొననున్న 50 వేల మంది విద్యార్థులు

హాజరుకానున్న సినీతారలు, వాలీబాల్ ప్లేయర్



ఏర్పాట్లు చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నేటి నుండి మూడ్రోజుల పాటు జరిగే జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ 18వ ఎడిషన్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ మొదటి రోజు కార్యక్రమా నికి ముఖ్య అతిథిలుగా ఇండియన్ సింగర్, మ్యూజిక్ కంపోజర్ డాక్టర్ సాలూరి కోటేశ్వరరావు(కోటి), ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ అండ్ ప్లేబాక్ సింగర్ ఎస్.ఎస్.థమన్, మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసిరెడ్డి హాజరవుతారని వెల్లడించారు. రెండో రోజు కార్యక్రమానికి ఇండియన్ యాక్టర్, డైరక్టర్, స్ర్కీన్ రైటర్, హీరో విశ్వక్‌సేన్, హీరోయిన్ ఆకాంక్ష శర్మ, యాక్టర్ అభిమన్యుసింగ్, ముగింపు కార్యక్రమానికి ఇండియన్ ఫిల్మ్ డైరక్టర్, స్ర్కీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర(బాబీ), 2024 పారాఒలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ రానున్నారని తెలియజేశారు. విజ్ఞాన్ మహొత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 50వేల మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ మహోత్సవ్‌లో మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందిన ఆర్‌విఆర్ జెసి విద్యార్థులు

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

రినెక్స్ టెక్నాలజీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో తమ కళాశాలలోని 23 మంది విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ద్వారా రూ.25 వేల స్టైఫండ్‌తోపాటు, ప్రతిభ ఆధారంగా రూ.10లక్షల వరకు ప్యాకేజీతో కూడిన ఉద్యోగాలు అందుకున్నారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. కళాశాలలోని వివిధ విభాగాల నుండి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను బుధవారం కళాశాల సిబ్బంది అభినందించారు. భారీ ప్యాకేజీతో కూడిన ఉద్యోగాలు అందించేందుకు బహుళ అంతర్జాతీయ కంపెనీలు ముందుకు రావడం తమ కళాశాల విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాల ప్రతిభకు నిదర్శనమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్



కె విపి కాలనిలో అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేస్తున్న డాక్టర్ దేవ సాగర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అవగాహనతోనే కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సాధ్యమని జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ అన్నారు. స్థానిక కె.వి.పి. కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవసాగర్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు, చికిత్సలు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 95 మంది కుష్టు వ్యాధిగ్రస్తులు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తమ పరిధిలో కుష్టువ్యాధి కేసులు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలలో చర్మవ్యాధుల మీద పూర్తి స్థాయి అవగాహన కల్పించవలసిన బాధ్యత క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది మీద ఉందన్నారు. జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ లక్ష్మానాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న లెప్రసీ కేసుల గుర్తింపు ప్రత్యేక కార్యక్రమంలో 80 స్ర్కీనింగ్ పూర్తి చేశామన్నారు. జిల్లాలోని మెడికల్ ఆఫీసర్స్ సహకారంతో ఈనెల 12వ తేదీ లోపల మిగతా 20 శాతం పాపులేషన్ స్ర్కీనింగ్ కూడా పూర్తి చేస్తామన్నారు.సకాలంలో కుష్టు వ్యాధిగ్రస్తుల లక్షణాలను గుర్తించుట ద్వారా కుష్టువ్యాధి పూర్తిగా నయం నయమవుతుందన్నారు తద్వారా వ్యాధిగ్రస్తులలో అంగవైకల్యం ఏర్పడకుండా నివారించవచ్చు అన్నారు.

స్ర్కీనింగ్‌తోనే ముందస్తు నివారణ

ఒమేగా హాస్పిటల్‌లో క్యాన్సర్ నివారణా సదస్సు



క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమంలో వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కాన్సర్ వ్యాధి ప్రబలకుండా ముందస్తు గుర్తింపు, అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక ఒమేగా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.జి.నాగకిషోర్ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రోగి మద్దతు లక్ష్యంగా ప్రభావవంతమైన కార్యక్రమాలను నిర్వహించారు. మహిళల క్యాన్సర్ స్ర్కీనింగ్‌ను డాక్టర్ ఎం.జి.నాగకిషోర్, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ విజయలక్ష్మి ప్రారంభించారు. డాక్టర్ ఎం.జి. నాగకిషోర్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలలో తాము ఒక లక్ష మందికి పైగా రోగులకు చికిత్స అందించామన్నారు. ప్రత్యేక వైద్య, శస్త్రచికిత్స, రేడియేషన్ ఆంకాలజీ సేవలు సహా సమగ్రమైన క్యాన్సర్ కేర్‌ను తాము అందిస్తున్నామన్నారు. మహిళా ఆంకాలజిస్టుల ప్రత్యేక బృందం తమ దగ్గర ఉందని చెప్పారు. క్యాన్సర్ ముందస్తు గుర్తింపు, వైద్య సలహాను పొందగలరనే భరోసా అందిస్తూ గుంటూరు, విజయవాడ అంతటా మొబైల్ బస్ క్యాన్సర్ స్ర్కీనింగ్ క్యాంపులు నిర్వహించామన్నారు. మామోగ్రఫీ, పాప్ స్మియర్ సహా పలు పరీక్షలతో పాటుగా ఆంకాలజిస్ట్ కన్సల్టేషన్‌తో సహా రూ. 999 తో మహిళల కోసం ప్రత్యేక క్యాన్సర్ స్ర్కీనింగ్ ప్యాకేజీ తీసుకురావటం, గర్భాశయ క్యాన్సర్ టీకా డ్రైవ్‌లను నిర్వహించటం, వైద్య మరియు ఆరోగ్య శాఖ, గుంటూరు నేతృత్వంలో వైద్య మరియు పారామెడికల్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. రోగులతో ముఖాముఖిగా మాట్లాడారు. గుంటూరు ఒమేగా హాస్పిటల్ వైద్యులు హేమకుమార్, మహేంద్ర పాలా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీలో ముగిసిన జాతీయ సదస్సు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు


లాంలోని చలపతి ఫార్మసీ కళాశాలలో ఫార్మా ఎనలిటికా-ఎనలిటికల్ కాన్ఫరెన్స్ కార్యక్రమం అనాకాన్ - 2025లో భాగంగా 'బియాండ్ ద బీకర్ గ్రీన్ టూల్స్ ఫర్ ద మోడరన్ ఎనలిస్ట్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండ్రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ల్యాబ్ ఇండియా అనలిటికల్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎన్ఎంఎర్ ప్రొడక్ట్ స్పెషలిస్టు డాక్టర్ శుబెందు పండిట్ హాజరై అనాకాన్- 2025 పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శుబెందు పండిట్ మాట్లాడుతూ ఎన్ఎంఎర్ అంటే న్యూక్లియర్ మాగ్నెటిక్ రెజోనాన్స్ అని, ఇది ఒక శక్తివంతమైన విశ్లేషణ పద్ధతి అని, ఇది ఆణువులలోని అటామ్స్ నిర్మాణాన్ని, రసాయన లక్షణాలను, వాటి పరస్పర చర్యలను తెలుసుకోవడానికి ఉపయోగిస్తారని తెలిపారు. బెంచ్‌టాప్ ఎన్ఎంఆర్ అనేది చిన్న పరిమాణంలో ఉండి, టేబుల్ మీద కూడా పెట్టుకోవచ్చని, ఇది తక్కువ ఖర్చుతో, సులభంగా నిర్వహించగలిగేలా రూపొంలదించినట్లు చెప్పారు. ఈ ఎన్ఎంఆర్‌తో ఒక నమూనాలోని హైడ్రోజన్ గానీ ఇతర న్యూక్లియస్‌లు మాగ్నెటిక్ ఫీల్డ్‌లోకి రాగానే, అవి ప్రత్యేక సిగ్నల్స్ ఉత్పత్తి చేస్తాయని, ఈ సిగ్నల్స్‌ను విశ్లేషించి ఆణువు నిర్మాణం, రసాయన పర్యావరణం, డైనమిక్స్ గురించి సమాచారం పొందవచ్చు అని వివరించారు. బెంచ్‌టాప్ ఎన్ఎంఆర్ అనేది రసాయన శాస్త్రాన్ని అర్థం చేసుకోవడంలో, పరిశోధన, పరిశ్రమల్లో విస్తతంగా ఉపయోగపడే ఒక సాధనంగా మారిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.రామారావు ప్రసంగించారు. అనంతరం పోటీల్లో విజేతలకు చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపల్ రామారావు బహుమతులు అందచేశారు.

కూటమి నేతల అనైతిక చర్యలు : అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థలను తమ అధీనంలోకి తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం అనైతిక చర్యలకు పాల్పడుతుందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరులోని వైసిపి కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి హయంలో ఘోరంగా ఓడిపోయిన టిడిపి నాయకులు ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల్లో మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మునిసిపల్ చైర్మన్లుగా ఉన్న వైసిపి వారిని తొలగించి టిడిపి కూటమి వారిని గద్దె ఎక్కించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కుట్రలను చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రోత్సహిస్తున్నారని అన్నారు. గుంటూరులో స్టాండింగ్ కమిటీ ఎన్నికల సందర్భంగా వైసిపి కార్పొరేటర్లను కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. నోటిఫికేషన్ నాటికి తమ బలం 33, టిడిపి బలం 28 ఉండగా ఎన్నిక రోజున కొందరికి ప్రలోభాలకు గురిచేసి నలుగురిని లాక్కున్నా రన్నారు. అంతేగాకుండా క్రాస్ ఓటింగ్‌ను ప్రోత్సహించారని అన్నారు. దీంతో కూటమి బలం 33కి పెరిగిందన్నారు. టిడిపిలోకి వెళ్లాలనుకుంటే వెళ్లిపోండి.. పార్టీలో ఉండి ద్రోహం చేయడం తగదన్నారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ విజయం పెద్దవిజయం కాదన్నారు. తాను వైసిపిలోనే కొనసాగుతానని పార్టీ మారబోనని తెలిపారు. డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు మాట్లాడుతూ క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి పార్టీకి అన్యాయం చేసిన వారిపై చర్యలు ఉంటాయన్నారు.

కళ్లం కాలేజీకి ఇంజిన్‌కట్ సెక్షన్ మెషిన్ బహూకరణ



కాలేజికి అందజేసిన మిషన్‌తో కళాశాల, కంపెనీ ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

కళ్ళం ఇంజినీరింగ్ కాలేజిలో ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిట్టల్ సందర్శించి రూ.5 లక్షల విలువైన ఇంజిన్‌కట్ సెక్షన్ మెషిన్‌ను కళాశాలకు బహు కరించారు. కళాశాలలో ఇంజనీరింగ్, డిప్లొమా కోర్సులు చదువు తున్న విద్యార్థులకు ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ ద్వారా కళాశాలకు ఇంజిన్ కట్ సెక్షన్ మెషిన్‌ను ఏర్పాటు చేశారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు ఉద్యోగాల కల్పన, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తారని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రెసిడెంట్ రాజేష్ మిట్టల్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఎంపిక చేసిన కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలుకు ఇంజిన్ కట్ మెషిన్‌ను డొనేషన్‌గా ఇచ్చామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి రెడ్డి, డిప్లొమా కోర్సు సంచాలకులు డాక్టర్ వెంకట్రావు, కళాశాల కెరీర్ గైడెన్స్, ఉపాధి కల్పనాధికారి డాక్టర్ పి.ఎల్.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.